# మూసీ సాగర్

శివమూరి శమంత



ఆంజనేయులుగారు గుంటూరులో పొగాకు వ్యాపారం చేసి లక్షలు గడించారు. ఇంటి పేరేమో అందరూ మర్చిపోయారు. పొగాకు ఆంజనేయులనే వ్యవహరించేవారు. ధనం ఆర్జించడం కేవలం స్వార్థం కోసరమని అతడనుకోలేదు. ఉన్నది ఒక పుత్రుడు. అతనికి కావలసినంత ధనం ప్రత్యేకంగా ఉంచి మిగతా ధనం అనాథ శరణాలయాలకు, సేవాశ్రమాలకు దానం చేసేవాడు.

ఆంజనేయులు కృష్ణభక్తుడు. అందుచేత పుత్రునకు గోపాలరావు అని పేరుపెట్టాడు పది సంవత్సరాల ప్రాయం నుంచే చదువుతో పాటు మురళి నేర్పించాడు. కొడుకును గోపీ అనే పిలిచేవాడు ఆ పేరే వాడుకలోకి వచ్చింది.

ఒక రోజు గుంటూరులో సంగీత సభ జరిగింది. దానిలో సంజీవరావుగారు మురళి వాయించారు. సభకు ఆంజనేయులుగారు కొడుకును తీసుకు వెళ్ళారు. ఆ గానం వింటూ ఉంటే గోపీ లోకాన్నే మరిచిపోయాడు. సభ ముగిసిన తర్వాత సంజీవరావుగారికి ఆంజనేయులింట్లో విందు ఏర్పాట్లు చేశారు. హేమాహేమీలు, గాయకులు, గానప్రియులువచ్చారు. ఆంజనేయులుగారు సంజీవరావుగారిని ఉచితరీతి సన్మానం చేసిన వెనుక వినయంతో ఆయన్ని తన కుమారుని మురళీ గానాన్ని వినమని ప్రార్థించారు. గోపీ ఉత్సాహంతో మురళి వాయించాడు. సంజీవరావు విని చాలా మెచ్చుకొన్నాడు. "ఇంత చిన్న వయసులో ఇంత నిర్దుష్టంగా ఇంత బిగువుతో వాయించిన వాళ్ళను నేను చూడలేదు" అని. వెళ్ళేటప్పుడు ఆంజనేయులుతో కుమారునికి గాత్రపాట కూడ నేర్పించమన్నాడు. గోపీ అతనికి నమస్కారం చేశాడు. సంజీవరావు దీవించాడు. తండ్రి గోపీకి గాత్రపాట నేర్పడానికి ఏర్పాటు చేశాడు, కొడుకు గీతాలు వర్ణాలు పాడుతూ ఉంటే ఆలకించిన తండ్రికి ఆశ్చర్యం ఆనందం రెండూ కలిగినవి. ఎంత మధురమైన కంఠం! ఎంత స్వర శుద్ధి ! ఎంత తాళజ్ఞానం ఇంత వయస్సులో ఇంత సామర్థ్యం కలుగదు అనుకొన్నాడు తండ్రి.

గోపీ స్కూల్లో చదువుకున్నాడు. తెలుగు ఉపాధ్యాయుడు. క్లాసులో అతని చేత పద్యాలు చదివించేవాడు. కళ్ళు మూసుకొని ఆనందంతో ఆలకించేవాడు. బడి వదిలిన వెనుక తోడిబాలురు అతన్ని భజనలు, సినిమా పాటలు పాడమనే వారు. అతడు పాడుతూ ఉంటే వాళ్లందరూ చేతుల్తో తాళం వేసేవారు. గోపాల బాలుర మధ్య అపరబాలకృష్ణునివలె ఉండేవాడు. ఎక్కువ శ్రద్ధగా చదవకపోయినా ప్రతి క్లాసు పరీక్షలో మంచి మార్కులు తెచ్చుకొనేవాడు. స్కూల్ ఫైనల్ ప్యాస్ కాగానే తండ్రి గోపీని చదువు మాన్పించాడు. తన అనంతరం వ్యాపారం చూచుకోవలసిన వాడు ఇప్పటి నుంచి నేర్చుకుంటే తర్వాత తనే సర్వం నడప గలడు. ఈ ఉద్దేశంతో ఒక శుభదినం గోపీని ఆఫీసుకు తీసుకొని వెళ్లి ప్రవేశ పెట్టాడు. ఆఫీసు మానేజరు కోదండరావు ఆంజనేయులు గారికి కుడి భుజం. తెలివి, అనుభవం, దూరదృష్టి, సమయస్ఫూర్తి అన్నీ ఉన్నవి అతనికి. వీటితోపాటు అసమానమైన విశ్వాసం. అతని నిరంతర కృషి వల్లనే ఆంజనేయులుగారి వ్యాపారం అంతవృద్ధి అయింది. గోపీకి అతనికన్నా మంచి గురువు దొరకడు అనే నమ్మకంతో గోపీని అతని శిక్షణలోకి వదిలాడు.

రోజంతా లెక్కలు చూడడం, కాంట్రాక్టులు పఠించడం ఆసాములతో కోదండరావు చేసే లావాదేవీలు గమనించడం గోపీకి ఏమీ నచ్చలేదు. విధిలేక పండ్లు బిగ బట్టుకొని కొన్ని ఘంటలు రోజూ ఆఫీసులో గడిపేవాడు. తండ్రి అంటే చనువున్నా భయం కూడా. తల్లి దగ్గర గారాబం ఉన్నా తండ్రి మాట జవదాటడానికి తల్లి కూడా సమ్మతించదు.

ఒక రోజు రాత్రి భోజనానంతరం ఆంజనేయులుకు భార్య తాంబూలం అందిస్తూ గోపీ వివాహం ప్రస్తావన తెచ్చింది.

"ఇరవై యేండ్లయినా రాలేదు. అప్పుడే పెళ్లేమిటే" అన్నాడతను.

"అదేమిటండీ, మీకు పెళ్లయినప్పుడు ఎంత వయసు. పదహారేండ్లే కదండీ"

"ఆ రోజులు వేరు. నీకప్పుడు పదేండ్లు. చీర కట్టుకోవడానికి తెలియదు" అని పరిహాసం చేశాడు.

"అబ్బ ! మీరే నేర్పించినట్టు."

"పోనీలే. కానీ, పిల్లల్ని వెదకొద్దూ ?"

"అదేమిటండి. మన సుమిత్ర ఉన్నప్పుడు. అన్నయ్య కున్నదే ఆ బిడ్డ. వదిన పోయినప్పటి నుంచి `ంతో ఆదరంగా పెంచాడు..... చురుకైన పిల్ల.... మంచి తీరు...."

"ఇంకా చెప్పు, మేనత్తను పోలి చక్కని చుక్క."

"పోదురూ. ముసలమ్మని నన్ను వేళాకోళం చేయాలి కాబోలు."

"ఓహో ! నేను ముసలాణ్ణని దెప్పడమా. ఏం చేద్దాం ఇప్పుడు"

"అన్నయ్యకు మంచి భూస్థితి."

"గోపీకి నేను గడించిన డబ్బు చాలదూ ?"

"అది కాదండీ. సంప్రదాయం, తాహతూ అన్నీ సరిపోతవి అన్నాను."

"సరేలే. ఒకసారి మీ అన్నయ్యని సుమిత్రతో రమ్మను. మన గోపీ అమ్మాయిని ఎప్పుడో చిన్నప్పుడు చూసి ఉంటాడు. ఇప్పుడు చూస్తే బాగుంటుంది."

"అలాగే వ్రాస్తాను. మీరు రమ్మన్నట్లుగా."

వారాంతంలో విశాలమ్మ అన్న వెంకటేశ్వర్లు కూతురితో వచ్చాడు. సుమిత్ర బావను చూడగానే అతని మీద మనసు లగ్నమై పోయినది. ఆ విశాల ఫాలం, ఆ నొక్కుల తలకట్టు, ఆ వంపు కనుబొమలు, పలుచని చెక్కిళ్లు, చూచి మెచ్చుకున్న మగువలకు తక్కువ లేదు గాని గోపీకి సంగీతం మీద తప్ప తదన్యం దేని మీదా ఆసక్తి లేదు. యవ్వన సహజమైన కోర్కెలే లేవు. సుమిత్ర తన మామ కూతురు. ఆప్త బంధువు. చిన్నప్పుడు తనతో ఆడుకునేది. ఇప్పుడు పెద్ద దయినది అంతే, మొహమాటం లేకుండా మాట్లాడే వాడు. సిగ్గుపడే వాడు కాదు. మనసులో ఏ అభిప్రాయం లేనందువల్ల, వచ్చిన మర్నాడు సాయంత్రం డాబా మీద గోపీ మురళి వాయిస్తూ ఉంటే సుమిత్ర వచ్చి కూర్చుంది వింటూ. గోపీ ఆపకుండా పాట ఆఖరయ్యే వరకూ వాయించి, అడిగాడు "పాట నేర్చుకున్నావా" అని. లేదని తల వూపి, "అయితే పాట అంటే చాలా ఇష్టం. అమ్మ చచ్చిపోయాక ఇంట్లో ఎవరున్నారు, నాన్న తప్ప. ఎవరూ నేర్పించలేదు" అన్నది. గోపీ జాలిపడి "అయ్యో" అన్నాడు బాధతో "నీవు నేర్పిస్తే నేర్చుకుంటాను బావా" అన్నది సుమిత్ర ఏదో అవ్యక్తమైన అంతరంగిక భావంతో గోపీ నవ్వి వూరుకున్నాడు.

"బావా ఏదైనా పాడవూ? మీరా భజన్లు బాగా పాడతావట."

"వినేవాళ్లుంటే పాడడానికి సర్వదా సిద్ధంగా ఉంటాను" అని "మై హరి చరణోంకే దాసీ" అనే మీరా భజన పాడి విన్పించాడు. బావ ఇంత అద్భుతంగా పాడగలడవని సుమిత్రకు తెలియదు. "ఎంత హాయిగా పాడావు బావా నీ పాట వింటే అన్నాహారాలు అక్కరలేదు" అని చెప్పి తనలో తాను ఏవో కలలు కనజొచ్చింది. ఇతని అర్ధాంగిగా ఉంటే జీవితం ఎంత ఆనందమయంగా ఉంటుంది. తన కట్టే భాగ్యం కలుగుతుందా, గోపీ ఏమీ బదులు చెప్పలేదు. చీకటి పడుతోంది. క్రిందికి వెళ్తామా, అని దారి తీశాడు.

వారం రోజులుండి వెంకటేశ్వర్లు కూతురుతో హైదరాబాదు వెళ్లిపోయారు. గోపీ సుమిత్రతో కలిసి మెలిసి ఉండడం చూచి ఆంజనేయులు, విశాలమ్మ గోపీకి సుమిత్రను వివాహం చేసుకోడానికి ఇష్టమేనని తీర్మానించుకున్నారు గాని అతన్ని పరిష్కారంగా అడగలేదు. కుర్రవాడు వాణ్ణి అడగడమెందుకన్నాడు తండ్రి, విశాలమ్మ అన్నయ్యతో తమ అభిప్రాయం చెప్పింది. అతనికి అపరిమిత సంతోషమైంది. సుమిత్రను అడగలేదు. అనవసరమని.

వారు వెళ్లిన పదిరోజులకు ఆంజనేయులు జబ్బు పడ్డాడు. అనేక సంవత్సరాలుగా ఉన్న నీరు వ్యాధి విపరీతంగా పరిణమించింది. మందులు, ఇంజెక్షన్లు ఉపయోగం లేక పోయినవి. మూడు రోజులు స్మరణ లేకుండా ఉండి నాల్గవ రోజు కాలం చేశాడు. విశాలమ్మ దుఃఖం చూడలేక పోయాడు. గుంటూరులో ఉన్న పెద్ద వారందరు వచ్చి ఆఖరు నమస్కారం చేసి వెళ్లిపోయారు. గోపీకి జీవితంలో ఇదే మొదటి దెబ్బ. స్తంభించి పోయాడు. తల్లిని వోదార్చడాని కయినా శక్తి లేక పోయింది.

ఎలాగో రోజులు గడిచాయి. కార్యానికి వెంకటేశ్వర్లు మాత్రం వచ్చి రెండు రోజులుండి వెళ్లిపోయాడు. రోజుల వెంట నెలలు గడిచాయి. తండ్రి చనిపోయిన నాటి నుండి గోపీ ఆఫీసుకు వెళ్లలేదు. దానికి కారణం దుఃఖం కాదు. గోపీకి వ్యాపార వ్యవహారాలంటే తలనొప్పి. తండ్రి కోసరం ముక్కు పట్టుకొని ఆఫీసులో కూర్చునేవాడు. అంతే కోదండరావు రెండు మూడు సార్లు వచ్చి ప్రార్థించాడు. కనీసం వారానికి ఒక్కసారైనా వస్తే బాగుంటుందని. గోపీ వెళ్లలేదు.

ఆంజనేయులు గారికి హైదరాబాద్‌లో సిగరెట్ ఫ్యాక్టరీ ఉంది. మాధవరావు కోదండరావు మేనల్లుడు దానికి మానేజరు. అప్పుడప్పుడు లెక్కలు కట్టడానికి, ముఖ్య విషయాల్లో సలహా

హిందీ సులభంగా నేర్చుకొనడానికి

**తెలుగు హిందీ స్వయం శిక్షక్**

ఇతరుల సహాయం లేకనే స్త్రీ, పురుషులు, విద్యార్థులు, తీరిక సమయాలలో ఉన్నత స్థాయి హిందీభాషను ధారాళంగా మాట్లాడను, వ్రాయను, చదువను, అత్యల్పకాలంలో నేర్చుకొనడానికి వీలుగా సులభ పద్ధతిలో, అందరికీ అర్థమయ్యే తేలికైన భాషలో చక్కగా వివరింపబడినది.

వెల రూ. 4–50. పోస్టు ఖర్చులు 0–85.

VIRGO & CO, P B. 469.
MADRAS-7.



**డాక్టర్ వృత్తి చేయండి**



విరామకాలంలో ఇంటిలో పోస్టల్ ట్యూషన్ద్వారా హోమియోపతి చదివి, గవర్నమెంటు రిజిస్టర్డు కాలేజిద్వారా డిప్లొమా పొందండి.

ప్రాస్పెక్టస్ ఉచితం. వెంటనే వ్రాయండి.

Indian Homoeopathic College,
(APW), JULLUNDUR CITY



**ఆనందం కావాలా?**

అద్భుత హాస్యకథలు. బ్రహ్మాండంగా నవ్వించే కొన్నివందల చిన్నకథలున్న గొప్పపుస్తకం వెల రూ 3 50

చేతిపనులు: పరిమళాలు, విలాస వస్తువులు వివిధ మందులు, ఎన్నోరకాలు, సులభంగా చేసే మార్గాలు రూ 3 50

జీవిత రహస్యాలు: మీ దాంపత్య సుఖ జీవితానికి వెంటనే తెలుసుకోదగ్గ అనేక కామసూత్రాలు రూ 3 50

అమ్మక రహస్యాలు. వ్యాపారంద్వారా మంచి లాభాలతో దనసంపాదనకు అనేక కొత్తదారులు రూ 6 00

పోష్టు ఖర్చులుచితం క్రింది ఎడ్రస్సుకు వ్రాస్తే మీకు కావలిసినవి వి పి పోష్టులో పంపబడును

దేశసేవ ప్రచురణలు, ఏలూరు. ఆంధ్ర.



**తెల్లమచ్చలకు ఉచిత వైద్యము**

అనేక సంవత్సరముల పరిశోధన ఫలితముగా కనిపెట్టబడిన "సోమరాజి" ఆయుర్వేద ఔషధము తెల్లమచ్చలను నివారించును. ఒక చిన్న సీసామందు ఉచితముగా పంపబడును. ఇంగ్లీషులో వ్రాయండి.

Bharat Chikitsa Kendra (B)
P. O. Lal Bigha (Gaya)


# హుసేన్ సాగర్

(...)కు గుంటూరు వచ్చేవాడు. మాధవరావుకు కోదండరావుకూ ఎంతో తేడా. మాధవరావు తెలివి గలవాడే గానీ భోగ లాలసుడు. గుంటూరులో ఒక సాని, హైదరాబాదులో ఒకసాని ఉన్నట్లు ప్రతీతి. గోపీకి ఈ సంగతి తెలియదు గానీ అతనికి నృత్య సంగీత కళలంటే అభిరుచి, నాటిలో జ్ఞానం ఉన్నదని తెలుసును. అతడు గోపీ పాటను ఎక్కువగా పొగిడేవాడు. అందుచేత గోపీ మాధవరావుతో మిత్రుని లాగు ప్రవర్తించేవాడు.

ఒక రోజు కోదండరావు చిన్న బోయిన ముఖంలో వచ్చి గోపీ దగ్గర నిలబడ్డాడు, లెక్క పుస్తకాలతో. గోపీ కూర్చోమని చెప్పి రాకకు కారణం అడిగాడు. కోదండరావు పొగాకు వ్యాపారంలో చాలా నష్టం వచ్చిందని చెప్పాడు. వ్యాపారం యథారీతిగా నడిపించాలంటే బ్యాంకుల వద్ద అప్పు తీయవలసి ఉంటుందన్నాడు. ఆస్తి హామీగా ఇయ్యకపోతే బ్యాంకీవారు అప్పు ఇవ్వరు. ఈ కథ అంతా గోపీకి విసుగు పుట్టించింది. చిరాకుగా అన్నాడు "అయితే కోదండరావుగారూ", వ్యాపారం ఆపేస్తేనే మంచిదేమో. అప్పు తీసి సాగిస్తే మాత్రం నష్టం రాదని చెప్పగలరా అసలు నాకీ వ్యాపారం అంటేనే అభిలాష లేదు. హైదరాబాద్ ఫ్యాక్టరీ బాగా నడుస్తూ ఉందన్నాడు మాధవ....అది చాలును."

కోదండరావు మొదలంట కొట్టేసిన చెట్టులాగ కూలిపోయాడు. తన బుద్ధి, తన కాలం, తన శ్రమ— తన జీవితమంతా ఈ వ్యాపారానికి ధారపోశాడు. ఆంజనేయులు గారికి లక్షలు గడించి ఇచ్చాడు. ఆ వ్యాపారం ఇప్పుడు చాలించడమా! బ్రతకడానికి వీలు లేకకాదు. తాను. తన భార్య— ఇద్దరికి చాలినంత స్థితి ఉంది. కాని తాను పెంచి పెద్ద చేసిన సంస్థను తాను బ్రతికి ఉండగానే చంపేయడమా? కోదండరావు పలుకలేదు. గోపీ లేచి "వేరే మార్గం లేదు.... ఆ! తనుకు ఏదైనా పెన్షను ఏర్పాటు చేస్తాలెండి" అని చెప్పి లోపలికి వెళ్తుంటే కోదండరావు కూడా లేచి "అక్కర లేదు. నమస్కారం. ఈ లెక్కల పుస్తకాలు వదిలి వెళ్తున్నాను." అని కండ్ల వెంబడి నీరుకారుతూ నమస్కరించి వెళ్లిపోయాడు. గోపీ ఒక్క క్షణం బాధ పడ్డాడు. నిట్టూర్చి పైకి వెళ్లాడు.

ప్రథమ ఆబ్దికం అయిపోయింది. కాని ఆ ఇంట్లో గోపీకి వాయించడానికిగాని, పాడడానికి గాని మనస్కరించలేదు. ఒకరేమన్నా అనుకుంటారని కాదు. తనకే ఉత్సాహం లేదు. మాధవరావు గుంటూరు వ్యాపారం కట్టేసిన వెనుక ఒకసారి వచ్చాడు. గోపీతో సంగీత ప్రస్తావన చేశాడు. గోపీ తల నిమురుకుంటూ అన్నాడు. "ఏమో, మాధవా. ఈ ఇంట్లో సంగీతం వైపు బుద్ధి పోవడం లేదోయ్."

"రైట్. నిజం సెలవిచ్చారు. అందుకే నామనవి వినాలి. తమరు హైదరాబాద్ వచ్చేయండి. అక్కడ ఫ్యాక్టరీ కాంపౌండులోనే ఒక భవనం వుంది తండ్రిగారు స్వంత నివాసానికి కట్టించారు. ఎవరూ లేరని నేను అందులో క్రింద రెండు గదుల్లో ఉంటున్నాను. బ్రహ్మచారిఏకాకి భోజనం. తమరు అక్కడ వుండవచ్చును. ఇంకొక్క విషయం. క్షమించగలరు. హైదరాబాద్‌లో హిందూస్థానీ సంగీతం ఎక్కువగా వృద్ధి చేసుకోడానికి అవకాశం వుంటుంది. తమకు ఆ సంప్రదాయమంటే ఎక్కువ ఇష్టం అనిచెప్పేవారు ..... ఒప్పి ఆలోచించండి ..... మీ ప్రతిభ రాణించాలంటే ఆంధ్రప్రదేశ్ ముఖ్య పట్టణమే ఉచిత స్థానం."

మాధవరావు వెళ్లిపోయినా అతని మాటలు నిలిచినవి. గోపి మనసు ఆలోచనాపూరితమైనది. ఈ వూరు వదిలితే — హైదరాబాదే వెళ్ళాలి. తన ఫ్యాక్టరి ఉంది అంతకన్నా ప్రబల కారణం — సంగీతం — అమ్మను వదిలి వెళ్లడం ఇష్టం లేదు. మరి అమ్మ ఏమంటుందో? మెల్లగా ఈ విషయం తెలియజెయ్యాలి. ఇట్టి సందిగ్ధావస్థలోనున్న గోపికి విధి సహాయ పడింది. వెంకటేశ్వర్లు విశాలమ్మకు ఉత్తరం వ్రాశాడు. కొడుకుతో సహా హైదరాబాద్ వచ్చి కొంతకాలం తన ఇంట్లో వుండమని. భర్త గతించినప్పటినుంచి వెనకబడిన గోపీ వివాహ విషయం మళ్లీ ముందుకు వచ్చింది. విశాలమ్మకు ఉత్తరం వచ్చిన రాత్రే గోపీతో చెప్పింది ఉత్సాహంతో — ఇంకేమి — రొట్టె విరిగి నేతిలో పడ్డదనుకొన్నాడు గోపీ. అయితే తన అభిప్రాయాలూ కోరికలు చెప్పలేదు. 'అలాగేనమ్మా' అని తల్లి ఆజ్ఞ శిరసావహించినట్లు ఉన్నాడు.

హైదరాబాద్‌లో గోపీకి నవజీవనం ప్రారంభమైనది. గుంటూరులో తండ్రి ఉన్నంతకాలం ఆయన ఆధీనతకు లోబడి ఉండడం అలవాటైపోయింది. తండ్రి చనిపోయినప్పటికి అతని స్మృతికి విరుద్ధంగా నడవడానికి సాధ్యం కాలేదు. హైదరాబాద్‌లో గోపీకి స్వాతంత్ర్యం లభించింది. తల్లి అంటే ప్రేమ, గౌరవం ఉన్నా భయం లేదు. మామయ్యకు లోబడి ఉండవలసిన బాధ్యత లేదు. క్రొత్తగా ఇట్టి పరిస్థితిలో దొరికిన స్వేచ్ఛను గోపీ సంగీతానికే వినియోగించాడు. మాధవరావు ఆ వూర్లో సరస్వతీ గాన సభకు కార్యదర్శి. అతనికి తెలియని గాయకులు లేరు. అతనిద్వారా ప్రఖ్యాత హిందూస్థానీగాయకుడు ఒక విద్వాంసుని , శిష్యుడై హిందూస్థానీ గానం అభ్యసించ నారంభించాడు. అనతికాలంలోనే నిపుణుడైనాడు. దైవ ప్రసాదితమైన ప్రతిభగలవారికి ఏ విద్య అయినా శీఘ్రంగా నేర్చుకునే సామర్థ్యం ఉంటుంది కదా.

ఇంట్లో గోపీ గురువుదగ్గర నేర్చుకున్నది పాఠం చేస్తూ ఉంటే సుమిత్ర వింటూ కూర్చునేది. తనకు కూడా సంగీతం వచ్చి ఉంటే ఎంత బాగుండేది అని చింతించేది. విశాలమ్మకూ వెంకటేశ్వర్లుకూ గోపీ ఈ విధంగా సంగీత సాగరంలో మునిగిపోవడం నచ్చలేదుగాని ఆక్షేపించడానికి ధైర్యం చాలలేదు. వూరుకున్నారు. కొన్నిరోజులు గడిచిన వెనుక గోపీ అమ్మతో అన్నాడు. "అమ్మా నాకు హైదరాబాద్‌లోనే ఉండిపోవాలని ఉంది. ఎన్నిరోజులు మామయ్య ఇంట్లో ఉండడం. మన ఫ్యాక్టరి దగ్గర ఇల్లు వుంది. మనదే. అక్కడ ఉండ వచ్చును." అమ్మ ఒప్పుకోలేదు. "మామయ్య, సుమిత్ర ఒంటరిగా ఉండడానికన్నా మనం కూడా ఉంటే సందడిగా ఉంటుంది." అని పైకి కారణం చెప్పినా లోలోపల ఆవిడ భావాలు భవిష్యత్తుకు పరుగిడినవి. శీఘ్రకాలంలో గోపీకి సుమిత్రకు వివాహం జరుగుతుంది. అన్నయ్యకు గోపీని ఇల్లరికం ఉంచుకోవాలని ఆశ.

అప్పుడు అక్కడే ఉండిపోవచ్చు. ఇంతలో వేరేకాపురం ఎందుకు ?

మాధవరావు సలహాపైన గోపీ ఫ్యాక్టరీ బంగళా మేడను ఆక్రమించుకున్నాడు. పడకగదిలో మంచం వేయించాడు. హాల్లో సోపాలు, కుర్చీలు, తివాచీలు, తన సంగీత సరంజామా అంతా అక్కడ చేర్చాడు. తంబూరా, తబలా, ఇత్యాది ప్రతిదీను గోపీ అతి శ్రద్ధగా అభ్యాసం చేస్తూ వచ్చాడు. సారంగీ, ఫిడేలు, తబలా, మృదంగం వాయించే వాళ్లని మాధవరావు కుదిర్చేవాడు. రెండునెలలయిన తర్వాత ఒక ఆది వారం సాయంత్రం సరస్వతీ గాన సభలో గోపీ కచేరీ ఏర్పాటు చేశాడు మాధవరావు. రేడియోలో రెండు మూడుసార్లు పాడాడు. కాని నిండు సభలో తాళ వాయిద్యాలతో ఎప్పుడూ పాడలేదు గోపీ. అందుచేత కొంత జంకు కలిగింది. కాని మాధవరావు ఉత్ప్రేక్షలు ఉత్సాహభరితుణ్ణి చేసినాయి.

సభ జనంతో క్రిక్కిరిసి పోయింది. మాధవరావు చేసిన ప్రకటన ప్రభావం వల్ల, ఆంధ్రులు, ఆంధ్రేతరులు వచ్చారు. ఇరవై, ముప్ఫయిమంది స్త్రీలు కూడా వచ్చి ప్రత్యేకంగా కూర్చున్నారు. బావ పాట వినాలని సుమిత్ర కూడా వచ్చింది. మొదట కొంత కాలం గోపీ మురళి వాయించాడు. అంత మధురంగా, అంత లయాన్వితంగా ఎవరూ వాయించగా వినలేదు. గనుక అపరిమితంగా మెచ్చుకొన్నారు. తర్వాత కర్ణాటక పద్ధతిలో కాంభోజి రాగం ఆలాపించి "ఎవరి మాట" అనే త్యాగరాజకృతి, క్షేత్రయ్య పదం ఒకటి పాడాడు. ఆ వెనుక హిందూస్థానీ గానం, మాల్కౌస్ రాగంలో ఆలాప్ ఖయాల్, విలంబిత్, ద్రుత్ పాడి పీలులో ఒక ఠుమ్రీ — ఆఖరున ఒక అష్టపదితో కచేరి సమాప్తి చేశాడు. సభాసదులు మాటిమాటికి "హాయి, హాయి." "శహబాష్" "అచ్ఛీబాత్" అని ప్రశంసిస్తూ, ప్రతిపాట ముగిసిన వెంటనే కరతాళధ్వనులతో హాలు నింపేశారు. ఒక్క యువకుడు ఇంత సర్వంకషత్వం ప్రదర్శించడం ఆశ్చర్యమైనది. సభ జయప్రదమైంది.

ఆనాడు గోపీకి ఒక క్రొత్త అనుభవం ప్రాప్తించింది. కర్ణాటక సంగీతం ముగించిన వెనుక, వయులిన్, మృదంగం వాయించిన వాళ్ళు వెళ్లి సారంగి, తబలా వాళ్ళు రావడానికి కొంత ఆలస్యమైంది. అప్పుడు సుమిత్ర ఎక్కడ ఉందో అని గోపీ స్త్రీలు కూర్చున్న వైపు చూచాడు. తక్షణమే సుమిత్ర ప్రక్కనున్న యువతిని చూచాడు. సుమిత్ర కన్న అందంలో మిన్నగాకపోయినా ఛాయలో సహా తక్కువయినా అపూర్వ లావణ్యం తొణకిస లాడుతూ వున్న ఆమె వదనం గోపీని వివశుణ్ణి చేసింది. ఒక స్త్రీ వ్యక్తిచే ఆకర్షింపబడింది ఆ తరుణంలోనే ఇంతకు పూర్వం ఎన్నడూ ఇట్టి అనుభూతి పొందలేదు. తర్వాత తాను పాట ఆపినప్పుడు ఆ వైపు, అంటే ఆమెను చూచేవాడు. మరికొంత సేపటికి పాడుతున్నప్పుడు కూడా ఆ వదనాన్నే చూస్తూ వచ్చాడు. కచేరీ ముగిసిన వెనుక సుమిత్రను పిలుచుకొని వెళ్లడానికి ఆప్రక్క పోయినప్పుడు ఆ మగువ కనబడ లేదు.

ఆ రాత్రి గోపీ ఎంత ప్రయత్నించినా ఆ వదన బింబాన్ని మరిచి పోవడానికి శక్యం కాలేదు. ఎవరామె ? పేరేమి? ఏవూరు— ఎలా కనుక్కోవడం. సుమిత్రను అడిగితే ఏమనుకుంటుందో ! అసలు సుమిత్రకే తెలుసునో, లేదో ? మాధవరావు నడగడానికి సిగ్గు పడ్డాడు. ఏమీ తోచలేదు. మాధవరావు బుద్ధి అతి సూక్ష్మమైనది. అందులో ఇటువంటి విషయాల్లో తీక్షణంగా పనిచెయ్య గలడు. గోపీ దృష్టి ఏవైపు పడి నిల్చిపోయిందో గమనించాడు. తను పన్నిన పన్నాగం సఫలమైంది. రాధాదేవిని సుమిత్ర ప్రక్కన కూర్చో పెట్టినది అతని యుక్తే. గోపీ రాధ వంకనే చూడడం గమనించాడు. గోపీ పాటకన్నా గోపీ చూపులే అతనికి అతనికి ముఖ్యం. సరే ! మొదటి ఎత్తు తనదే. అయితే జాగ్రత్తగా పైకి వెళ్ళాలి. గోపీ లోకజ్ఞానం లేనివాడు. మొదటనే పచ్చిగా ప్రసంగిస్తే సహించలేడు. మంచి యవ్వనంలో ఉన్నాడు. రసికుడు. రాధాదేవి ఇంద్రజాలాన్ని నిరోధించలేడు. నాటకంలో ప్రథమ రంగం సంగీతంలో ప్రారంభించాలి. అదే సులభ మార్గం.

కచేరి జరిగిన మర్నాడ సాయంత్రం మాధవరావు గోపీని కలుసుకున్నాడు. వూరిలో ప్రముఖులందరూ అతని గానప్రావీణ్యాన్ని స్తుతించారని చెప్పాడు. గోపీ అంత ఉత్సాహం కనబరచలేదు· అతని మనసు అన్యాయత్తంగావుండడం కనిపెట్టాడుమాధవరావు. దానికి కారణం గ్రహించాడు. గోపాలకృష్ణుడు రాధ కోసరం పరితపిస్తున్నాడని లోలోన నవ్వుకున్నాడు. ఇదే సమయము. "మీతో ఒక విషయం మనవి చేసుకోవాలని వచ్చాను. సభాసదులందరూ మీగానాన్ని మెచ్చుకున్నారు. శబాష్ అన్నారు. వెళ్లిపోయారు. బహుశా ఈ పాటికి మరిచిపోయి ఉంటారు. అయితే ఒక వ్యక్తి మాత్రం పరవశం అయిపోయింది. మిమ్మల్ని గురించే కలవరిస్తూ వుంది. ఆవిడకు సంగీతం బాగా వచ్చు. ఆమె కంఠం అంత సొంపుగా ఉంటుందని ఆమెకు కిన్నెరసాని అని బిరుదు."

ఈ మాటలు వింటున్నాడు గోపీ సరధ్యాన్నంగా. "ఏమండీ వింటున్నారు కదూ. ఆ అమ్మాయిని సభలో చూచారో లేదో. మీ సుమిత్రమ్మ ప్రక్కనే" ఈమాట వినగానే గోపీ ఉలిక్కిపడ్డాడు. గుండె కొట్టుకుంటూ వుంది. ఆవిడే ! ఆవిడే ! సుమిత్రకు ఇంకోవైపు ఎవరో ముసలమ్మ కూర్చొండినది. మాధవరావు గ్రహించాడు గోపీ ఆదుర్దా.

"ఆమె పేరు రాధాదేవి. ఆవిడది పెద్ద కోరిక, మిమ్మల్ని కలుసుకోవడమే కాదు. మీకు తనపాట వినిపించాలని కూడా ....."

"తప్పకుండా" అనేశాడు గోపీ.

"అయితే ఒక చిక్కు. మీ మామయ్య ఇంటికి వచ్చి కలవడం బాగోదు, ఏమంటారు ?"

"అవును"

"తమరు ఆవిడ ఇంటికి వెళ్తే తమకు స్వేచ్ఛగా ఉండదు. తమకు అభ్యంతరం లేకపోతే రేపు సాయంత్రము బంగళాకు నాతో పిలుచుకొని వస్తాను. ఏదో ఒక గంటసేపుండి వెళ్లిపోతుంది." గోపీ తీవ్రంగా "అభ్యంతరం ఎందుకు. ఇందులో తప్పేమీ లేదే" అన్నాడు.

మరుసటి దినం గోపీకి నిమిషాలు గంటలుగా, గంటలు దినాలుగా తోచాయి. సాయంత్రం అయిదు గంటలకే బంగళా మేడమీద హాల్లో కూర్చుని, ఏచప్పుడైనా వాళ్లేనని కిటికీలో నుంచి చూచి మళ్లీ నిరాశతో సోఫా చేరేవాడు. అబ్బ ! వాళ్లే వస్తున్నారు ...... అవును. ఆ సుందరీమణే. ఏ సందేహం లేదు. పైకి వచ్చారు. ఆమె నమస్కారం తన నమస్కృతితో అందుకుని కూర్చోమని సోఫా చూపించాడు. మాధవ తానూ ఒక కుర్చీలో కూర్చున్నాడు. గోపీ ఒక్కసారి రాధను కలియజూచినాడు. ఆకాశవన్నె చందేరీ చీర వెండిసరిగ కొంగు, వాల్జడ, మల్లెపూలు, కుంకుమబొట్టు, కండ్లకు కాటుక. రాధగోపీతో అన్నది. "మీవంటి శ్రీమంతులు నావంటిదానికి దర్శనం ఇంత సులభంగా ఇయ్యగలిగారంటే మీ కళారాధనకే గాదు, సౌజన్యానికి కూడా తార్కాణం." ఎంత చక్కని మాటలు అని మెచ్చుకున్నాడు గోపీ లోపల, పైకి అన్నాడు. "కళాప్రపంచంలో ఎక్కువ తక్కువలు లేవు." "ఏం రాధాదేవి,

51 వ పేజీ చూడండి



"ఏరా నిత్యానందం?... నీ పెళ్ళయి పట్టుమని పదిరోజులు కూడా కాలేదు... అప్పుడే మొదలయిందా మీ ఇంట్లో??..."

## రచయితలకు విజ్ఞప్తి

తమ రచనలతో కాక విడిగా స్టాంపులు పంపే వారి రచనలు తిప్పి పంపడం సాధ్యం కాదు. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపే అవకాశం కూడా లేదని గుర్తించ ప్రార్థన.



**ఇవిగో: మీరు ఎదురు చూచినవి:**

**తెలుగు హిందీ స్వయం శిక్ష** హిందీ సులభంగా చదువను, వ్రాయను, మాట్లాడను,స్వయంగా నేర్చుకొనవచ్చు.వెలరు 4-50పోస్టు ఖర్చులు రు 0-85

**పత్రిక మర్మములు:** పళ్ళ పొడి, కాటుక షర్బత్, సబ్బు, సిరా, స్నో, పౌడరు, సెంటు, ఇంకా ఎన్నో చేయు రహస్యాలుగలవు.పోస్టు ఖర్చుతో రు 3-50

**మహేంద్రజాల విద్య:** అద్భుతం! ఆశ్చర్యం! ఇంద్ర మహేంద్రజాల మాయమంత్ర,తంత్రవిద్యలెన్నో సుల భంగా నేర్చుకొనవచ్చు.పోస్టు ఖర్చుతో రు. 2-80

**ఆంగ్ల భాషాబోధిని:**పోస్టుఖర్చులతో రు. 6-40

**జగన్నాథ్&కో,** పి బి 1859; మద్రాసు-1



**అమ్మకమునకు సిద్ధముగ ఉన్నవి**

1. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ V G. S. గోల్డెన్ గైడ్. 1964-65. ... రు. 3/-
2. రైల్వేసర్వీస్ కమిషన్ గైడ్ రు. 5/-

పోస్టేజి అదనం – రు. 1/–

ప్రతులకు :

V. G. S. పబ్లిషర్సు,

అమలాపురం (తూ॥ గో॥ జిల్లా)

PRABHAT



## ఏర్ కింగ్ ట్రాన్సిస్టర్

జపాన్ లో తయారైన పాకెట్ రేడియో. పెద్ద రేడియో వలె పనిచేయును. అన్ని ట్రాన్సిస్టర్సు, లౌడ్ స్పీకర్సు గ్యారంటీగలవి జపానులో తయారైనవి.



మీరు కోరిన పాట సంగీతం, వార్తలు వినవచ్చును. స్థానికంగా ప్రపంచంలోని ప్రతి స్టేషను వినవచ్చు వినుటకు సిద్ధంగా పంపబడును. టార్చిసెల్ తో పనిచేయును. అనువైనది అందమైనది.తేలికైనది.సోపుకేసువలెచిన్నది.3 సం॥ గ్యారంటీ.డీలక్సురకంవెం.Am55ధర రు.45/50 VPPచార్జీలు రు.4/–రేడియో తోలుకేసురు 5/-

ADD: INDUSCO (APT-49)
P. O. Box 1858-DELHI-6.


# హుస్సేన్ సాగర్

పోయారు. యథాప్రకారం పాడుకోలేదు. సోఫాలో రాధ ప్రక్కన కూర్చున్నాడు గోపీ, మౌనంగా ఉన్నారు ఇద్దరూ, తటాలున గోపీ ఒక విచిత్ర ప్రశ్న వేశాడు.

"రాధా ! నీకు వివాహమైందా."

"లేదు. మీకూ ?"

"లేదు."

"ఎందుకు వేశారీ ప్రశ్న."

"ఎందుకో తెలియదు."

"నాకు తెలుసును" అని నవ్వింది రాధ.

"రాధా నీవు నవ్వితే ఎలా ఉంటుందో చెప్పనా. సెలయేటి మీద వెన్నెల ప్రకాశించినట్లుంటుంది.... బృందావనంలో రాధ నీలాగే ఉండేది కాబోలు"

"మీరో.... సాక్షాత్తు మురళీధర్ లాగ కన బడతారు నాకు" అని ఆవేశంతో అతని చెక్కిళ్ళు తన చేతులతో నొక్కి అతని పెదవులపై ముద్దు పెట్టింది. గోపీ ఒళ్ళంతా వేడైంది. రక్తం తలకెక్కింది గట్టిగా రాధ కంఠం తన చేతులతో చుట్టేసి, పెదిమల మీద, చెంపల మీద, కండ్ల మీద, మళ్ళీ పెదిమల మీద ముద్దుల వర్షం కురిపించాడు.

"రాధా, నీవు లేనిది నేను జీవించలేను"

"మీతో నున్నపుడు నాకు ఎప్పుడూ మీతోనే ఉండి పోవాలని ఉంటుంది. ఏం చెయ్యను." "నిజంగా ? నాదే భాగ్యం" అని ఏదో చెప్పబోతూ ఉండగా మాధవరావు పైకి వచ్చే చప్పుడయింది, మానేశాడు. మాధవరావు ఏదో చెపుతున్నాడు. ఆఫీసర్ ఎక్కడికో అకస్మాత్తుగా వెళ్ళాడని,— కాని గోపీకి, రాధకు వినబడలేదు. వారు మరో ప్రపంచం నుంచి ప్రస్తుత ప్రపంచానికి మెల్లిగా దిగుతున్నారు. "పాడుకున్నారా." అని అడిగాడు మాధవ. "లేదు. ఇవ్వేళ పాట మీద లేదు. ఏదో బాతాఖానీ తోనే సరిపోయింది." అన్నాడు గోపీ మాధవ గ్రహించాడు ఏదో జరిగిందని. ఏవో కబుర్లు చెప్పుకున్నారు ముగ్గురూ వ్యర్థంగా, రాధ వెళ్ళేటప్పుడు గోపీ మర్నాడు తన ఇంటికి రమ్మని ఆహ్వానించాడు. రాధ పలుకలేదు. మాధవని చూస్తూ, గోపీ నిశితంగా "రాకూడదా" అని అడిగాడు. "అలాగే నండి" అని మాధవ బదులు చెప్పాడు.

రోజూ గోపీ ఫ్యాక్టరీ పనుల కోసరమే వెళ్తున్నాడని ఇంట్లో వారి అభిప్రాయం. ఆనాడు ఇంటికి రాగానే "సుమిత్రా" అని పిలిచాడు. బావ ఎప్పుడూ అలా పిలువలేదు. కనుక సంతోషంగా, తొందరగా వచ్చింది.

"ఏం బావా"

"ఏమీ లేదు. రేపు సాయంత్రం ఒక అమ్మాయిని మన ఇంటికి రమ్మన్నాను. పేరు రాధాదేవి. బహుశా జ్ఞాపక ముంటుందేమో నీకు. నా కచేరిలో నీ ప్రక్కనే కూర్చుంది."

"ఆఁ. చక్కని ముఖం. మీ పాట చాలా మెచ్చుకుంది. మీకు ఆవిడతో పరిచయం ఎలా అయింది."

చిక్కు ప్రశ్న వేసిందే. జవాబు చెప్పక తప్పింది కాదు. "మాధవరావు ఆమెను బాగా ఎరుగునట. బంగళాకు ఒకటి రెండు సార్లు వచ్చి పాడింది. గొంతు చాలా శ్రావ్యంగా ఉంటుంది.... అమ్మతో చెప్పు."

సుమిత్ర స్త్రీ సహజమైన కుశాగ్ర బుద్ధితో అర్థం చేసుకుంది— పూర్తిగా కాక పోయినా 'సరే' అని లోపలికి వెళ్ళి పోయింది.

గోపీ తన గదిలో కూర్చొని ఆలోచించాడు. అమ్మతో సమయం చూచి మాట్లాడాలి. ఎంత చనువున్నా అమ్మతో సహా కొన్ని విషయాల గురించి మాట్లాడడానికి ఏ కొడుక్కయినా ధైర్యం చాలదు. సిగ్గు, జంకు, కొంత భయం కూడా ఉంటుంది. మాట్లాడడానికి పూర్వం అమ్మ రాధని చూడాలి. రాధను గురించి తనకేమి తెలుసును ? మాధవరావు ఏదీ వివరంగా చెప్పలేదు. బెల్గాం వాళ్ళు, బ్రాహ్మలు. ఒకప్పుడు మంచి స్థితిలో వున్నా ప్రస్తుతం కుటుంబం చితికిపోయింది, ఆడపిల్లలకు పాట నేర్పించి వచ్చే రాకలతో కాల క్షేపం అన్నాడు. తనకున్న డబ్బు చాలదా, భార్య శ్రీమంతురాలుగా ఎందుకుండాలి. ఇలాటిభావాలు చిందరవందరగా మనసును చెదిరించినవి.

మర్నాటి సాయంత్రం అయిదు గంటల నుంచి ఎదరు చూస్తున్నాడు, రాధ రాకకు. అరఘంట తర్వాత కనబడ్డారు. ఒక్క పరుగున క్రిందికి దిగి ద్వారం దగ్గరే ఆహ్వానించి లోపలికి తోడ్కొని వచ్చాడు. "సుమిత్రా, సుమిత్రా" అని పిలిచాడు. సుమిత్ర వచ్చింది. గోపీ పరిచయం చేశాడు పరస్పరం— "ఈవిడే రాధాదేవి.... ఈ అమ్మాయి మా మామయ్య కూతురు, సుమిత్ర అమ్మ దగ్గరికి తీసుకొని వెళ్ళు" అని సుమిత్రతో చెప్పి, తాను మాధవరావుతో పైకి వెళ్ళాడు.

సుమిత్ర మర్యాదగా "రండి" అని రాధను విశాలమ్మ కూర్చుని ఉన్న ప్రక్క గదిలోకి తీసుకొని పోయింది. "అత్తమ్మా, ఈమె రాధాదేవి మన గోపీ బాగా ఎరుగునట. చాలా ఇంపుగా పాడుతుందట." విశాలమ్మ రాధను కూర్చోమని సుమిత్రతో కాఫీ తెమ్మన్నది. సుమిత్ర వెళ్ళగానే రాధ ముఖం పరీక్షించింది. అందం కన్న ఆకర్షణ ఎక్కువ ఉంది.

"అమ్మాయ్ ! మా గోపీతో నీకు ఎలా పరిచయమైంది ?"

"ఆ రోజు కచేరిలో చూచాను. వారి పాట అద్భుతంగా ఉండింది. నాకు పాట అంటే ప్రాణం. మాధవరావు గారిని నేను చాలా కాలం ఎరుగుదును. ఆయన దగ్గర వారి పాటను మెచ్చుకున్నాను. అప్పుడాయన మీ అబ్బాయిగారితో పరిచయం చేశారు." మిగతా విషయాలేమీ చెప్పలేదు భయంతో.

"ఈ వూరేనా"

"అవునండి"

"తలిదండ్రులు"

"వారి ప్రేమకు నోచుకోలేదు. చిన్ననాడే పోయారు"

"మరి...."

"మా అమ్మమ్మతో ఉంటున్నాను"

ఈ జవాబులతో విశాలమ్మ తృప్తి పడలేదు. అయినా ప్రప్రథమంగా ఇంటికి వచ్చిన అమ్మాయిని ఎన్ని ప్రశ్నలడగడం ?

సుమిత్ర కాఫీ పట్టుకొని వచ్చింది. విశాలమ్మ తొందరగా ఇంకొక్క ప్రశ్న వేసింది "వివాహం ?"

"కాలేదు."

"మా అన్నయ్య కుమార్తె, సుమిత్ర గోపీ కిచ్చి వివాహం చేస్తున్నాం"

రాధ గుండె గతుక్కు మన్నది కాని బయటికి ఏమీ వ్యక్తం చెయ్యలేదు. "అందమైన సంబంధం" అని చిరునవ్వుతో అనింది సుమిత్ర సిగ్గుతో తలవంచుకుంది. ఇంతలో గోపీ మాధవరావు దిగి వచ్చారు. "ఏం సుమిత్రా ఆడవారికేనా ? మాకు లేదా కాఫీ" అన్నాడు గోపీ. సుమిత్ర లేచింది "నో, నో, వేళా కోళానికి అన్నాను. మాధవరావు వెళ్ళాలట." అనగానే రాధ నిలబడింది. విశాలమ్మకు సుమిత్రకు, గోపీకి నమస్కరించి మాధవరావుతో వెళ్ళిపోయింది.

ఆ రాత్రి భోజనాలయ్యాక ముగ్గురూ — గోపీ, విశాలమ్మ, సుమిత్ర వీధి గుమ్మం దగ్గర గదిలో కూర్చున్నారు. విశాలమ్మ ముక్తసరిగా "సుమిత్రా, నీవు వెళ్ళి పడుకో" అంది. సుమిత్ర ఆశ్చర్యమైంది. ఎనిమిదైనా కాలేదు. వెంకటేశ్వరుపూళ్లో లేడని తొందరగా భోజనం చేశారు. ఏదో కారణంతోనే ఇలా చెప్పింది. బహుశా గోపీతో ఏకాంతంగా మాట్లాడాలనే ఉద్దేశం ఉన్నానే అని గ్రహించి, సెలవు తీసుకుంది.

గోపీ, విశాలమ్మ కొన్ని క్షణాలు మౌనంగా ఉన్నారు. తరువాత సంభాషణ ప్రారంభమైంది విశాలమ్మ ప్రశ్నతో

"గోపీ ! ఎవర్రా ఆ అమ్మాయి"

"పుట్టు పూర్వోత్తరాలు ఇంకా తెలియవు. నాకు నచ్చింది. నీ అనుమతితో వివాహం చేసుకుందామని తీర్మానించుకున్నాను."

విశాలమ్మ నిర్ఘాంతపోయి "ఏమిటీ, ఏమిటీ — నీకు మతి పోయిందా. వీధిలో పోయే దాన్ని వివాహం చేసుకుంటావా — మరి సుమిత్ర ! మీ నాన్న అన్నయ్యకు మాట ఇచ్చారు. వారు కొన్నాళ్లు జీవించి ఉంటే ఈ నాటికి వివాహం అయి సంవత్సరం దాటేది."

"సుమిత్రను పెళ్లాడుతానని నేను ఎప్పుడూ చెప్పలేదే."

"నీ వెందుకు చెప్పాలి చిలకా గోరువంకల్లాగ మెలిగేవారు కాదూ ! వాళ్ళు మన ఇంట్లో ఉన్నప్పుడు అయిష్టం కనబరచలేదే నీవు—"

"సుమిత్ర అంటే ఇష్టం లేదని చెప్పలేదే — నాకు చెల్లెలుంటే ఎంత ఇష్టంగా ఉండేవాడినో అలాగే."

"చాల్చాలు. అయితే నాన్న మాట నా మాట వ్యర్థమేనా."

"కోప్పడవద్దమ్మా ... పెండ్లి చేసుకొనే వాణ్ని నేనా— నాయనా— నీవా"

"పోనీ.... నీ కక్కర లేకపోతే సుమిత్రకు బంగారు వంటి సంబంధాలు వస్తాయి... కాని నేను మాత్రం నీవా పిల్లను వివాహం చేసుకోడానికి ఈ జన్మలో సమ్మతించను." అని రౌద్రంతో
















## హుస్సేన్ సాగర్

తన గదిలోకి వెళ్లి పోయింది. గోపీకూడా చుర్రుమని మేడ మీదికి వెళ్లిపోయాడు.....

ఈ సంభాషణ కొంతవరకు విని కొంతవరకు వూహించి సుమిత్ర తన గది తలుపులు వేసుకొని, మంచం మీద బోరగిలి పడుకొని ఏడవసాగింది. తాను నిర్మించుకొన్న ఆనంద సౌధం భూకంపంలో వలె నిర్మూలనమై పోయింది. తాను కన్న కలలన్నీ విఫలములై పోయినై. భరింపరాని ఆవేదనతో తీరని బాధతో హృదయం క్రుంగి పోయింది. తనకింక జీవితమంతా అమావాస్యనే...

ఆ రాత్రి విశాలమ్మకు గోపీకి నిద్ర పట్టలేదు. అమాయకుడు. అర్భకుడు అని ఎంచిన కొడుకు ఈ విధంగా ఎదురు తిరగుతాడని స్వప్నంలో కూడా తలవలేదు విశాలమ్మ. తన మీద అపారమైన ప్రేమ, వాత్సల్యం గల తల్లి ఇట్లా తన సంతోషానికి అడ్డు వచ్చునని అనుకోలేదు గోపీ.

తెల్లవారింది. గోపీ కాఫీ త్రాగి, స్నానం చేసి ఎక్కడికో వెళ్లిపోయాడు. వూరంతా తిరిగి సాలార్ జంగ్ మ్యూజియంలో రెండు గంటలు గడిపి హోటలులో ఏదో తిని ఇల్లు చేరాడు. భోజనానికి పిలిస్తే వెళ్లలేదు. సుమిత్ర వచ్చి ‘‘బావా, ఒంట్లో బాగాలేదా’’ అని అడిగితే తల నొప్పిగా ఉందని మాత్రలు రెండు మ్రింగి పడుకున్నాడు. దేహమూ, మనసూ అలిసి పోవడం చేత నిద్ర పొయ్యాడు. లేచేటప్పటికి ఆరైనది. ముఖం కడుక్కొని ఫ్యాక్టరీ బంగళాకు బయలుదేరాడు.

యథా ప్రకారం మాధవరావు, రాధ బంగళాకు అయిదున్నరకు వచ్చారు. గోపీ లేడు. ఎందుచేతనో ఆలస్యమైంది అనుకొన్నాడు మాధవ. రాధకు మాత్రం ఏదో అనర్థమైందని సందేహం. మాధవ అమిత ఉత్సాహంగా ఉన్నాడు.

‘‘రాధా ! మన పంట పండింది. బాగా వలలో వేసికొన్నావు బంగారు పిచ్చుకను. ఇంకా వూరుకుంటే లాభం లేదు. ఆరువేలకు ఒక రత్నాలహారం మోహనలాల్ అంగట్లో చూచి వచ్చాను. ఇప్పుడే నీ చమత్కారం ఎలా చూపిస్తావో, మేలుకోక ముందే దొరికినంత డబ్బు లాగాలి.’’ రాధకు కోపం వచ్చింది ‘‘ఛీ ఛీ—నే నతని దగ్గర డబ్బు ఆశించలేదు.’’

‘‘అబ్బో ! ఏమి శ్రీరంగ నీతులు — ఏం నా కమీషన్ ఎగ గొట్టాలనా నీ యెత్తు?’’

‘‘నిజం చెప్పితే నీకర్థంకాదు— నేను అతన్ని ప్రేమించాను. నాదేహంలో, నా మనస్సులో, అతనితోనే నా బ్రతుకు.’’

‘‘సానిదానికీ, ప్రేమకూ ఎన్నో యోజనాలు దూరం. నా దగ్గిరనా డబుకులు.’’

‘‘ఎంత హీనంగా మాట్లాడుతున్నావు.’’

‘‘ఏం రాధా, నీకేమన్నా మతిపోయిందా .....’’

‘‘అయ్యో! నిన్నెలా నమ్మించగలను దయచేసి ఈ మాటలు చాలిస్తే నీకొక నమస్కారం.’’

‘‘అయితే ఏమిటి నీ ఉద్దేశ్యం. రోజా నిన్ను వెంటబెట్టుకుని రావాలె కాబోలు నౌకర్‌లాగ. నామాట పోనీ. నీగతే ఏమవుతుంది. వాడిమోహం శాశ్వతంగా ఉంటుందా ? నీపైన విసుగు పుట్టితే

ఎంగిలి విస్తరిలాగ పారేస్తాడు. లాభం—చెల్లిగవ్వ లేదు''

''అలాంటి మనిషికాదు. ఇప్పుడు నేను సరే అంటే వివాహం చేసుకోడానికి సిద్ధంగా ఉన్నాడు.''

''అహ్హా హ్హా హ్హా'' అని విరగబడి నవ్వాడు మాధవ. ఇదేమిటి కొత్త తెగులు పుట్టింది సానివంశంలో ఒడ్లీ పురుగు.''

''నాకు లేదాకోరిక, ఆయన్ని అసత్యంతో అన్యాయం చెయ్యలేను. నాపూర్వచరిత్ర ఆయనకు తెలియదు. ఆయనకు నాపైన ప్రేమ ఉన్నంతకాలం స్వర్గసుఖం అనుభవిస్తాను. ఆతర్వాత.... ఏమో... నీకర్థంకాదు. కొన్ని రోజులనుంచి ఇంటికి వచ్చిన వారినందర్నీ పంపేస్తున్నాను. తెలుసా...పాడడంకూడా లేదు''

''రాధా నన్ను మోసంచేశావు కదూ.''

''మోసమా. నీకేమన్నా మాట ఇచ్చానా. ఆయన్ని కొల్లగొట్టి నీకు భాగం ఇస్తానన్నానా''

ఇంతలో గోపీ వచ్చిన చప్పుడైంది. ఎప్పటిరీతి చెకచకా మెట్లెక్కడంలేదు. మెల్లమెల్లగా ఒక్కొక్క మెట్టుపైన ఆగుతూ వస్తున్నాడు. రాధకేదో అనుమానం. ఇదేనా అంతం? గోపీ గదిలో ప్రవేశించగనే అతని ముఖం చూచి బెదిరిపోయింది. రాధ. కండ్లు ఎర్రగా వాచి ఉన్నాయి. చెక్కులెండిపోయినవి. వాడిపోయిన పువ్వులాగ కనబడ్డాడు. ''ఏమండీ ఒంట్లో బాగాలేదా'' అని అడిగింది. బదులు చెప్పక సోఫాలో కూలబడ్డాడు. మాధవరావు తనకక్కడ చోటులేదని గ్రహించి ''చాలా జరూరు పనివుంది, సెలవిప్పిస్తారా.....రాధను టాక్సీలో పంపండి.'' అని చెప్పి రాధవంక కోపంగా చూచిపోయాడు. రాధ సోఫామీద గోపీ ప్రక్కన కూర్చుని అతని చెక్కిళ్ళు చేతులతో నొక్కుతూ ''చెప్పరూ. ఎందుకిలా బాధపడుతున్నారు'' ''రాధా! రేపే మనం వివాహం చేసుకోవాలి. నీకేమన్నా అభ్యంతరమా''. రాధ తల తిరిగిపోయింది. ఇంత హఠాత్తుగా ఇంత విషమ సమస్యలో చిక్కుపడతాననుకోలేదు. ''నన్నా వివాహం చేసుకుంటారు. నిన్న మీ అమ్మగారు మీ మావ కూతుర్ని వివాహం చేసుకోబోతున్నారని స్పష్టంగా, ఆ అమ్మాయి ఎదురుగా చెప్పిందే''

''నేనెప్పుడూ అంగీకరించలేదు. అసలు నన్ను ఎవ్వరూ అడగలేదు.''

''అంత చక్కని అమ్మాయి, గుణవతి, కావలసిన సంబంధం వదిలిపెట్టి అనాథను, పరదేశిని, అపరిచితను మీ అర్ధాంగిగా స్వీకరిస్తారా?.....తప్పు, ఆ అమాయకురాలికి నేను ద్రోహం చేయలేను''.

''ఎందుకిలా మాటలు చల్లేస్తున్నావు. ఒక్క మాటతో సరిపోయేదే, నాపైన ప్రేమలేదని''

''హరి హరి. ఎంత నిర్దయగా అన్నారు'' అని ఆ నేలపై గోపీ కాళ్ళవద్ద కూర్చుని రోదనం చేస్తూ ''ఈ పాదారవిందాలు సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను. మీరే నాభర్త! నా దైవం—నా జీవం...మీరు ఏనాడు నా జీవితంనుంచి వెళ్లిపోతారో ఆనాడు లోకంనుంచి నిష్క్రమిస్తాను ... నమ్మండి.''

గోపీ మనసు కరిగిపోయింది. రాధను లేవనెత్తి తన ఒడిలో పడుకోపెట్టుకున్నాడు. తలవెంట్రుకలు నిమురుతూ ''రాధా, ఎంత తప్పు చేశాను? ఎంత బాధపెట్టాను? నిన్నరాత్రి మా అమ్మకూ నాకు పెద్ద సంఘర్షణయింది. సుమిత్రను నాకు చేసుకుంటానని నాన్నా అమ్మా మాట ఇచ్చారట. నా పూచీ అందులో ఏమీలేనట్లే. నేను దృఢంగా చెప్పేశాను సుమిత్రను వివాహం చేసుకోనని. అమ్మ కోపంలో నిన్ను పెండ్లాడడానికి సమ్మతించనని చెప్పేసింది.''

''అయ్యయ్యో. నావల్ల ఎంత కుటుంబకలహం? సుమిత్ర అన్నివిధాలా మీకు తగిన పిల్ల. ఎందుకని మీకు ఇష్టంలేదు?''

''సుమిత్రను చిన్నప్పటినుంచి చెల్లెల్లాగే భావించాను. అంతే. ఆవిడ మీద నాకు ద్వేషంలేదు''

''మనం వివాహం చేసుకోవడం అంత అవసరమా, ప్రేమ చాలదా...... .''

''లోకం?''

''అబ్బ! లోకం, లోకం, లోకం...లోకం కోసం ఎంత తెలివిగలవారైనా ఎంత తెలివిలేని కార్యాలు చెయ్యడానికి బద్ధులైపోతారు.''

''రాధా, ఆలోచించు.....నీవే నాతో అంగీకరించగలవు అకస్మికంగా అడిగి ఆందోళనలో ముంచేశాను నిన్ను''

రాము : ఎక్కడికిరా రాజూ స్వీట్ గా బయల్దేరావ్ !

రాజు : ఎక్ఛేంజికి.

రాము : అరె ! ఉద్యోగం ఎప్పుడైందీ !

రాజు : టెలిఫోన్ ఎక్ఛేంజి కాదురా! ఎంప్లాయిమెంట్ ఎక్ఛేంజికి.

మాధవ్ (తెనాలి)

రాధ సర్వం మరచిపోయింది. టాక్సీలో రాధ వెళ్లేటప్పటికి పదిగంటలు దాటినాయి.

* * *

గోపీ అన్నంత పని చేసేస్తాడేమోనానే భీతి విశాలమ్మకు ఘడియ ఘడియకు అధికమైంది. ఆలశ్యంచేస్తే మించిపోతుందేమో,— మాధవరావుకు కబురంపింది. వచ్చాడు. రాధగురించి యదార్థం చెప్పమన్నది. సంకోచించినట్లు కనబడి తనకసి తీర్చుకోడానికి ఇదే సందర్భమని చెప్పాడు. రాధ సానిపిల్ల. గానావాలీ, నాచ్‌వాలీ తరగతిలో చేరింది. మీ అబ్బాయిని బాగా బుట్టలో వేసుకుంది, డబ్బు లాగడానికి......విశాలమ్మ కథంతా చెప్పింది. వంద రూపాయలు నోటు చేతిలోపెట్టి ''ఈగండం తప్పిస్తే అయిదు వందలిస్తా''నని అన్నది. 'రేపే వచ్చి చెప్తాను' అని హుషారుగా వెళ్ళాడు. అలాగే వచ్చాడు కానీ బిక్కమొగంతో ''ఏమీ ప్రయోజనం లేదు. నన్నసలు చూడనే చూడనన్నదట''....కొంచెం పస్తాయించి ''నాకొక్కటే ఉపాయం తోస్తుంది. మీరు కోప్పడకుంటే చెప్తాను.'' విశాలమ్మ వూ కొట్టింది. ''తమరే ఆవిణ్ణి అడిగితే ఏదైనా లాభం ఉంటుంది. ఆమెగుణం అటువంటిది'' విశాలమ్మకూ అదే స్ఫురించింది.

''నీవు రావద్దు. నేనే వస్తాను అడ్రెసు డ్రైవరుతో చెప్పు''. అని పంపివేసింది. తక్షణమే విశాలమ్మ బంగారు గాజులు, కంఠసరం మొదలైన ఇన్ని ఆభరణాలు మూటగట్టుకుని కారులో వెళ్లింది. రాధ ఇంటికి. రాధ ఇల్లు వార్‌మినార్ దగ్గర ఒక చిన్న వీధిలో. అది నిజంగా ఒక గల్లీ. డ్రైవరు తలుపు తట్టితే ఒక ముసలమ్మ తీసింది. విశాలమ్మ కారులోనుంచి దిగి ''రాధాదేవి ఇల్లు ఇదేనా'' అడిగింది. అవునని దారితీసింది మర్యాదగా విశాలమ్మ వైఖరిచూస్తూ. ఒక కుర్చీలో కూర్చోబెట్టి ''రాధా రాధా ఎవరో వచ్చారు నీకోసం'' అని కేకవేసింది. పైనుంచి రాధ ఎవడో సరసుడను కొని ''చూడటానికి వీలులేదని చేప్పేయి'' అని జవాబు చెప్పింది. విశాలమ్మ గత్యంతరంలేక ''వెళ్లి చెప్పండి, గోపీ తల్లి అని'' ఎంతో బాధతో చెప్పింది. ముసలమ్మ పైకివెళ్లి చెప్పగానే తత్తరపాటుతో రాధ దిగి వచ్చింది. నమస్కరించి ''అయ్యో మీబోటివారు ఈ కొంపకురావడం కాకితో కబురంపితే వచ్చేదాన్నే'' అని దీనంగా అన్నది.

''కారణంలేకుండా రాలేదు. రహస్యంగా మాట్లాడాలి నీతో'' అని విశాలమ్మ ముసలమ్మవంక చూచింది. అర్థంచేసుకుని రాధ ''అమ్మా దుకాణానికి వెళ్లి ఏమైనా పళ్ళు పట్టుకొనిరా'' అని పంపేసింది. వీధి తలుపు మూసి ఇంకొక కుర్చీమీద కూర్చుంది. గుండెదడ ఆగడంలేదు.

''అమ్మాయీ! నిన్ను వేడుకోడానికి వచ్చాను.''

''ఎంతమాట. మీరు—నన్ను వేడుకోవడం?''

''అటువంటి సందర్భం వచ్చింది నిన్ను పుత్రభిక్ష కొరకు యాచిస్తున్నాను''

''అంటే''

''సావధానంగా విను. గోపీ నాకు పుత్రుడు. వాడికోసరమే నేను జీవిస్తున్నాను. వాడికి నా మేనకోడలు సుమిత్రనిచ్చి వివాహం చెయ్యాలని మావారి సంకల్పం. ఆ శుభం చూడడానికి ఆయన ఇచ్చిపెట్టుకోలేదు. నేనన్నా చూస్తాననుకొన్నాను''

''ఆరోజే చెప్పారే మీరు''

''అవును నిజమే కాని చేసికొనేది గోపీ—నేనుకాదు. గోపీ చేసుకోనన్నాడు. కారణం నీవు''

''... ... ... ... ... ..... ...''

''గోపీ నీమీద చాలా మోజుతో ఉన్నాడు''.

''ప్రేమిస్తున్నాడు''.

''మోహాన్నే ప్రేమ అనుకోవచ్చు. గోపీ నిన్ను వివాహం చేసుకుంటానని చెప్పాడు''

''నాతోకూడా అలాగే అన్నారు.''

''నీవు ఒప్పుకున్నావా.''

''లేదు''

ఆశ్చర్యంతో ''ఎందుచేత?''

''వారికీ నాకు చాలా వారా ఉంది అందుకనే నేను సుమిత్రను చేసుకోమన్నాను. ఆయన సుమిత్రను తన చెల్లెలిగా భావిస్తున్నానన్నారు''

''అదయినా నీమీది వ్యామోహంచేత''

''ఏమో, నేనేం చెప్పగలను''

''మాది చాలా మర్యాద అయిన వంశం. గోపీ నిన్ను వివాహంచేసుకుంటే నేను, మా అన్నయ్యా—బంధువులు, స్నేహితులు అవమానంతో కుంగిపోతాం, గోపీమాత్రం, కొంతకాలమైన తర్వాత చింతిస్తాడు''

"అయితే నేనేం చెయ్యగలను?"

"నేను కోరేది నీకు కష్టంగా ఉండి వచ్చు— నీవు గోపీని మళ్లీ చూడవద్దు. కలుసుకోవద్దు. క్రమేపి మరచిపోతాడు అప్పుడు తప్పకుండా సుమిత్రను పెండ్లిచేసుకుంటాడు"

"రాధ ముఖాన్ని చేతులో్ కప్పేసుకుంది. ఏడుసూ "నేను గోపీని మనసార ప్రేమించాను. నాజన్మలో ఇంకెవ్వరినీ ప్రేమించలేదు. ఇంత ఘోరమైన శిక్ష విధిస్తే నేను భరించలేను"

"వేరేమార్గం లేదు. మొదట అలాగే ఉంటుంది తర్వాత మరచిపోతావు"

"నేనా...నేను జీవించి ఆయన్ని మరచిపోవడం అసాధ్యం"

కొన్ని క్షణాలు ఆలోచించింది రాధ "సరే. మీరు గోపీకి కన్నతల్లి. మీరు కోరినట్లే చేస్తాను!" ఆ మాటలు తననోటినుంచి ఎలా వచ్చినాయో ఆమెకు తెలియదు.

విశాలమ్మ రాధను లేవనెత్తి "నీవింత మంచి దానవని నాకు తెలియదు. నీగొప్పదనం ఎన్నడూ మరువను. నాజ్ఞాపకార్థం వీటిని తీసుకో. ఇవి నా స్వంత నగలు" అని నగలమూట చేతికియ్యబోయింది.

"వద్దు క్షమించండి. నేను ధనాన్ని అపేక్షించ లేదు. ఆ నగలు ధరించడానికి అర్హత నాకులేదు. సుమిత్రకియ్యండి." అని తీసుకోలేదు. విశాలమ్మకు కండ్లు చెమ్మగిల్లినవి. లేచి రాధను చేరదీసి కన్నీళ్లు తన కొంగుతో తుడిచి "నేనిక వెళ్తాను. నీకు ఏ సహాయం కావాలన్నా నాకు కబురుచెయ్యి" అని చెప్పి వెళ్లిపోయింది. ముసలమ్మ వాపసైనప్పుడు రాధ నేలమీద స్పృహలేక పడి ఉన్నది చూచింది.

* * *

అయిదారు రోజులైనవి. ప్రతి సాయంత్రం గోపీ బంగళాకు వెళ్లేవాడు. కాని రాధ రాలేదు. ఒక రోజు మాధవని అడిగాడు. మాధవ "ఏమోనండీ, ఇంటికి వెళ్లినా దర్శనం ఇయ్యలేదు" అని విసుగ్గా చెప్పాడు. "ఆరోగ్యం బాగాలేదేదేమో" అన్నాడు. గోపీ ఆదుర్దా కలిగింది. చూడకుండా ఉండడానికి సాధ్యం కాలేదు. మాధవరావుని ఆమె అడ్రసు అడిగి తెలుసుకన్నాడు.

చీకటిపడ్డ తర్వాత టాక్సీలో రాధ ఇల్లు చేరాడు. వీధి తలుపువద్ద ఒక ముసలమ్మ నిలుచుంది చుట్ట కాలుస్తూ. పనిమనిషో, రాధ అవ్వనో అయి ఉండాలి. కారుదిగి అడిగాడు. "రాధాదేవిని చూడవచ్చునా" ముసలమ్మ బోసి నోటితో నవ్వుతూ "ఎప్పుడూ రాలేదు కాబోలు. పైకెళ్లు నాయనా." పైనుండి గానం వినబడుతూ ఉంది. మెట్లెక్కుతూఉంటే గజ్జెల శబ్దం. ఏదో నాట్యప్రదర్శనం జరుగుతుందని వూహించుకున్నాడు. మేడమీది గది ప్రవేశించగానే అతని కనులకు కనబడిన దృశ్యం స్వప్నంలో కనబడినా ఒడలు మండిపోయేది. ఇది వాస్తవమేనా. భ్రాంతియా, మాయనా, మోసమా— అవును రాధనే ఆ నర్తకి నన్ను మోసంచేసింది. తబలా, సారంగి వాయించే వాళ్లు సరే— మిగతా వెధవలెవ్వరు? పండ్లు ఇకిలిస్తూ ఉన్న ఆ స్థూలకాయుడెవరు, లుంగి కట్టుకున్న ఆ కుర్రకుంక. కండ్లజోడు కోటు తలపాగాతో ఖిల్లీ నములుతూ తన వూస్తూ ఉన్న ఆ పెద్దమనిషి— ఎవరు వీళ్లు, ఆ గ్లాసులేమి? ఆ సిగరెట్ల పొగ! అబ్బ తలతిరిగి పోతుంది. అతణ్ణి చూడగానే రాద నృత్యం ఆపేసింది. నిశ్చేష్టమైపోయింది. నోటమాట రాలేదు. గోపీకి పట్టరాని కోపం వచ్చింది. తుఫానులాగ "గెటవుట్" అని బిగ్గరగా అరిచాడు. అతని వాలకం చూచి అందరూ నిలబడ్డారు. గ్లాసుల్ని కాళ్లతోతన్నేసి గోపీ ఒక్కొక్కరిని బైటికి నెట్టేశాడు. అతని ఆవేశం, దర్పం, అధికారం చూచి భయపడ్డారు. ఎవరో పోలీసు ఉద్యోగి అనే అనుమానంతో తొందరగా దిగిపోయారు. గోపీ పర్సుతీసి వాద్యగాళ్లకు పదిరూపాయలిచ్చి "జావ్" అన్నాడు. పలకకుండా వెళ్లిపోయారు. రాధ ఒక్కతే ఉంది. సమీపించి ఈ చెంపా ఆ చెంపా వాయించాడు. రాధకు అప్పుడు చైతన్యం వచ్చింది. "హాయి! హాయి! ధన్యోస్మి— నా ప్రాణ నాథుడు ఎంత ప్రేమతో, ఎంత చనువుతో ఎంత అధికారంతో నన్ను కొట్టాడు." అని రాధ తటాలున కిందపడిపోయింది. "భలే. నేను ప్రాణ నాథుణ్ణి. వీళ్లందరూ....." అని అపహసించాడు.

"వీళ్లా? పశువులు, కుక్కలు, ఎలకలు, దోమలు, చీమలు, పురుగులు, గడ్డిపరకలు— ధూ! ధూ!" అని చెప్పరాని అసహ్యంతో బిగ్గరగా అరిచింది. గోపీ రాధ ముఖం పరీక్షగా చూచాడు. చెంపలు ఎర్రగా కమిలి పోయినవి. జాలివేసింది. ఎంత అమానుషంగా ప్రవర్తించాను అని చింతించాడు. నేను వెళ్లిపోనా? అని అడిగాడు. రాధ అతని రెండు చేతులూ పట్టుకొని "వద్దు, వద్దు.... నేను వదలను. కావలిస్తే నన్ను చంపేసి వెళ్లిపొండి" అని కన్నీళ్లతో వేడుకొంది. గోపీ రాధను తన రొమ్మున చేర్చుకొని "వెళ్లలేను, వెళ్లలేను,.... నీవేమిచేసినా నిన్ను వదలలేను," అని ముద్దుపెట్టుకున్నాడు. మధువు వాసన వచ్చింది. కోపంరాలేదు, ఎందుకనో, "రాధా, నీవు తీసుకున్నది నాకియ్యవూ" అన్నాడు పరిహాసంతో రాధ నమ్మలేదు. "నిజంగా", "వూఁ"— లోపలి గదిలోకి వెళ్లి గ్లాసులో విస్కీ తీసుకుని వచ్చి ఇచ్చింది. "నీవు తాగి ఇయ్యి" రాధ అలాచేసింది. గోపీ గబగబా త్రాగేశాడు. తలతిరిగింది ఒకక్షణం. సర్దుకున్నాడు.

వచ్చే వారమే!
'బాల సాహితి'
శీర్షిక
ప్రారంభం!
బొమ్మలు: బాపు

"మీరు నాకథ సావధానంగా వినాలి కూర్చోండి"

"ఈ రోజేనా"

"అవును ఈ రోజే. తరువాత అవకాశం చిక్కదేమో."

గోపీకి అర్థం కాకపోయినా "సరే" అన్నాడు. ఇద్దరూ కూర్చున్నారు. "వినండి, నా చరిత్ర టూకీగా చెప్పేస్తాను. నా తల్లిదండ్రులెవ్వరో నేనెక్కడ పుట్టానో నాకు తెలియదు. చిన్నప్పటినుంచి నాకు తెలిసింది, క్రింద మీరు చూచారే ఆవిడే. ఇప్పుడిలా ఉందికానీ యవ్వనంలో చాలా చలాకీగా అందంగా ఉండేది. సంగీతం, నృత్యం రెండింట్లో ప్రవీణ. ఆవిడే నాకు నేర్పింది. ఎంతో దయతో ఆదరంతో కన్న కూతురువలెనే నన్ను పెంచింది. నాకు లోకజ్ఞానం కొంచెం వచ్చాక తెలుసుకున్నాను ఆమె వృత్తి కేవలం వ్యభిచారంకాదు. ఆమె పాట వినటానికి, నృత్యం చూడటానికి మాత్రం వచ్చేవారు ఎక్కువమంది. మెచ్చుకొని రూకలిచ్చి వెళ్లిపోయేవారు. ఎవరో ఒకరు ఎప్పుడైనా రాత్రి ఉండిపోయేవారు. సాధారణ కుటుంబ జీవనం తెలియని నాకు ఇందులో ఏమీ తప్పుగాగా కనబడేదికాదు. నాకు పదేండ్లప్పుడు ఆవిడ ఇంకొక పిల్లను తీసుకుని వచ్చింది. ఆపిల్లకు ఆట, పాట రాదుగాని చదువుకున్నది తెలుగు, ఇంగ్లీషు, ఉర్దూలో ధారాళంగా చమత్కారంగా మాట్లాడేది. కొందరు విటులను ఆమె ఆకర్షించేది. ఆ పిల్ల దగ్గరే నేను చదువు నేర్చుకున్నాను. నాకు పదహారేండ్లు రాగానే ఆ అమ్మాయిని పంపించేసింది అమ్మ— మరి ఆమే అమ్మ నాకు. తరువాత నా ప్రకరణం."

"చెప్పవద్దు రాధా. నీవేమి చేయగలవు?"

"ఆ రోజు కచేరిలో మిమ్మల్ని చూచి మీగానం విన్నప్పటినుంచి ఎందుకో నాకు ఈ వృత్తిమీద జుగుప్స కలిగింది. పాట, నాట్యం తప్పిందికాదు. అంతే అమ్మ ఆక్షేపించింది. గాని నేను నిష్కర్షగా చెప్పేశాను. అలా నిర్బంధిస్తే పారిపోతానని. వృద్ధాప్యంలో ఆమెకు విడిలేక వూరకుండింది. మీతో పరిచయం ఎక్కువై — మిమ్మల్ని ప్రేమించినప్పటినుంచి పాట, ఆటకూడా మానేశాను........."

"మరి నేడు?"

"అది ఇంకొక కథ. నిన్న మీ అమ్మగారు మా ఇంటికి వచ్చారు"

"ఆఁ ఆఁ"

"రాకూడదనా"

"కాదు. ఏదో ప్రబలకారణం లేకపోతే వచ్చి ఉండదే అని"

"అవును. ప్రబల కారణమే.....మిమ్మల్ని ఇక నెప్పుడూ చూడనని నావద్ద ప్రమాణం తీసుకున్నారు."

"ఎంత అన్యాయం. ఎంత క్రూరం.... నీవెలా అంగీకరించావు......."

"మీకోసం, మీ కుటుంబ మర్యాదకోసం, మీ కన్నతల్లి మనశ్శాంతి కోసం"

"ఇది అక్రమం. ఈ ప్రమాణం నన్ను బంధించదు. రేపే మనం వివాహం చేసుకొందాం. అప్పుడు నాభార్యవైన నీవు నా మాటను ఉల్లంఘించలేవు. మనఃపూర్వకంగా చేసిన ప్రమాణంకాదు. బలవంతం మీద ఇచ్చినమాట పాటించనక్కరలేదు. రాధా— వేరే మార్గంలేదు. రేపే, రేపే, నేనన్ని ఏర్పాట్లు చేస్తాను. గుళ్లో పెండ్లి చేసుకుందాం, ఈశ్వరుని సమక్షంలో..... అమ్మ ఇంత అమానుషంగా ప్రవర్తిస్తుందని అనుకోలేదు"

"రేపు మాటరేపు. ఈ రోజు ఈ రాత్రి మనది. నా నృత్యం మీరెన్నడూ చూడలేదు... మీరు పాడండి నేను నాట్యం చేస్తాను. జయదేవుడు అష్టపదులు పాడుతూ ఉంటే పద్మావతి నృత్యం చేసేదటకదూ"

